# 11 -73ఎకరాల మద్దలకుంట మాయం

- ధరణిలో 3-2ఎకరాలు చూపిస్తుంది
- రూ.100 కోట్ల విలువ చేసే చెరువును భూబకాసురులు చెరబట్టారు
- కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం కూతవేటు దూరంలో మద్దలకుంట
- మద్దల కుంట చుట్టు రాళ్లు రెప్పలు నింపి,ప్రహరి గోడ నిర్మాణం చేసిన ఘనులు
- ముద్దుల కుంట టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అనుచరులు పని





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(నవభూమి ప్రతినిధి):** గాజులరామరం, sy no 335 లో మద్దలకుంట చెరువు (ID :2800/EN/15) ఇరిగేషన్ నోటిఫికేషన్ ప్రకారం 11.73 ఎకరాలు కానీ,100 కోట్ల విలువ చేసే చెరువును ఇటీవల కాలంలో చెరువు మొత్తం రాళ్ళు - మట్టితో నిప్పుతూ, కంపౌండ్ వాల్ నిర్మాణ జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సహకారం వాళ్ళ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని, కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారు రెవిన్యూ -హైదరాబాద్ నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారులు చర్యల శూన్యం. ఒకవైపు చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం , హైడ్రా కూల్చివేతలు చేస్తూ, కేసులు పెడుతున్న అధికారులకు, కబ్జాదారులు భయపడడం లేదు. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ రెవెన్యూ నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారులు తక్షణంమే చెరువుల్లో పనులు నిలిపివేసి , కబ్జాదారులపై కేసులు నమోదు చేసి, మద్దెల చెరువు కాపాడాలనీ బీజేపీ నాయకులు ఆకుల సతీష్ తదితరులు డిమాండ్ చేశారు.

## సామాన్యులకు మేలు జరిగేలా

# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

- అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు
- కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్లపై కేసులు పెట్టాలి
- రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్
- తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం
- ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం
- 33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి

9



**హైదరాబాద్, సెప్టెంబర్29, నవభూమి ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందన్నారు. షామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని మరింత వేగం పెరగాలని అన్నారు.




# నవభూమి హైదరాబాద్

30 సెప్టెంబర్,2024 సోమవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


# మహా మెట్రో

- 116 కిలోమీటర్లు.. రూ.32 వేల కోట్లు!
- నాగోల్-ఎయిర్‌పోర్టు అలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పులు
- చాంద్రాయణగుట్ట, న్యూహైకోర్టు మీదుగా కొత్త మార్గం
- ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కి.మీ కారిడార్
- సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ పేరిట మెట్రోస్టేషన్లు
- పనులన్నీ రెండో దశలోనే పూర్తికి ప్రభుత్వం నిర్ణయం
- నిర్మాణాల అనుమతి కోసం త్వరలో కేంద్రానికి డీపీఆర్

9



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలకూ మెట్రో సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇందుకోసం రెండో దశలో సరికొత్త కారిడార్లను తీసుకొస్తోంది. ప్రధానంగా శివారు ప్రాంతాల ప్రజలు నగరానికి సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేస్తోంది. మొత్తంగా తొలుత నిర్ణయించిన 78.04 కిలోమీటర్లకు అదనంగా మరో 38.16 కిలోమీటర్లను పూర్తి చేయనుంది. దీంతో ఆరు కారిడార్లలో కలిపి మొత్తం 116.2 కిలోమీటర్లను రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో పూర్తి చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు మెట్రో రెండో దశ పనులకు సంబంధించిన లెక్క ఖరారు చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న ఫోర్త్‌సిటీకి కూడా మెట్రోను తీసుకెళ్లనున్నారు.

దీనిని ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీవరకు 40 కిలోమీటర్ల కారిడార్‌గా రూ.8 వేల కోట్ల వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే నాగోల్-ఎయిర్‌పోర్టు అలైన్‌మెంట్‌కు సంబంధించి డీపీఆర్‌లో స్వల్పమార్పులు చేశారు. మొదట ప్రతిపాదించిన నాగోలు, ఎల్‌బీనగర్ వయా చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు- మైలార్‌దేవ్‌పల్లి-పీ7 రోడ్డు-శంషాబాద్ ఎయిర్‌పోర్టు (29 కిలోమీటర్లు)కు బదులుగా.. నాగోలు నుంచి చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి వరకు తీసుకొచ్చి.. అక్కడి నుంచి ఆరాంఘర్, న్యూహైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎయిర్‌పోర్టుకు కారిడార్‌ను నిర్మించేందుకు డీపీఆర్‌ను రూపొందించారు.

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇటీవల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీపీఆర్ అంశాలను తెలియజేసిన హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఆదివారం ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు. మెట్రో రెండో దశ కారిడార్ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్లు, ట్రాఫిక్ అంచనాల విషయాన్ని సీఎం సమీక్షలో తెలియజేశామని, డీపీఆర్ తుదిదశ మెరుగులు దిద్దుతున్నామని చెప్పారు. హెచ్ఎండీఏ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాకు సిద్ధం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక కోసం తాము ఎదురుచూస్తున్నామన్నారు. మెట్రో మార్గాల్లో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్ చెక్ చేయాల్సి ఉంటుందని, రెండో దశ మెట్రో కారిడార్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డీపీఆర్‌లు సమర్పించే సమయంలో ఇది తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు.నాగోలు నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మొత్తం 36.6 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని నిర్మిస్తున్నారు. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మిగిలిన 5 కిలోమీటర్లను ఇందులోనే పూర్తిచేయనున్నారు. ఎల్‌బీనగర్ దాటిన తర్వాత కర్మన్‌ఘాట్, ఒవైసీ ఆస్పత్రి, డీఆర్‌డీవో, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్, న్యూహైకోర్టు, శంషాబాద్ జంక్షన్ గుండా నేషనల్ హైవే (ఎన్‌హెచ్) మీదుగా ఈ మార్గం ఉంటుంది. కాగా, ఈ లైన్‌ను నాగోల్, ఎల్‌బీనగర్, చాంద్రాయణగుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రోలైన్లకు అనుసంధానం చేస్తారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన శ్రీమణికంఠ మహా పాదయాత్ర భక్తులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 29, నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ పాతబస్తీకి చెందిన శ్రీమణికంఠ మహా పాదయాత్ర భక్తులు మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల రజిత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుస్తే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించారులిఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర చేత మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరింపజేశారులిఈ మహా పాదయాత్ర వచ్చే నెల 17వతేదీన పాతబస్తీ గౌలిపురా నుంచి ప్రారంభమై కేరళలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయానికి బయలుదేరుతుందిలిఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో పవన్ రెడ్డి, కృష్ణ గురుస్వామి,యశ్వంత్, గోపాల్ రెడ్డి గురుస్వామి,హిమగిరి తదితరులు ఉన్నారు.

## పింక్ పవర్ రన్ 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**హైదరాబాద్ , సెప్టెంబర్ 29, నవభూమి ప్రతినిధి:** మహిళల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని నేను గర్వంగా చెబుతున్నా.మహిళల ఆరోగ్యమే కుటుంబం, సమాజ శ్రేయస్సుకు పునాది అని మేం బలంగా నమ్ముతున్నాం.మీరు వేసే ప్రతి అడుగు భవిష్యత్ లో మహిళలు ఒంటరిగా సవాళ్లను అధిగమించేలా చేస్తుంది.దీన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్దాం.మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తాం..మనమంతా కలిసి తెలంగాణ మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దాం.

## ఎంపీ వద్దిరాజు సంతాపం



**హైదరాబాద్, సెప్టెంబర్ 29, నవభూమి ప్రతినిధి**:లిసాగునీటి పారుదల,పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్ర తన అల్లుడు డాక్టర్ జే.ఏన్.వెంకట్, సన్నిహితులు వీ.ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పురుషోత్తమ్ రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి,పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారులిఉత్తమ్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.లిపురుషోత్తమ్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ రవిచంద్ర భగవంతున్ని ప్రార్థించారు

## ఇక ఇంటిపైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటాలి

### ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి బ్యూరో** :హైడ్రా కూల్చివేతలలో భాగంగా ఇటీవల అధికారులు పలు కాలనీలలో మార్కింగ్లు చేసిన నేపథ్యంలో ఆదివారం రోజు చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు అనంతరం కాలనీవాసులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన,మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు మీ ఇంటికి నేను భరోసా ఇస్తున్నానని వారికి తెలియజేశారు బుల్డోజర్లు రావాలంటే నన్ను దాటాలి అని సుధీర్ రెడ్డి తెలిపారు ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి మరియు చుట్టుపక్కల కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాలోతు నెహ్రు నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గాంధీ నాయక్



**హైదరాబాద్ఆ నవభూమి బ్యూరో:** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ డైరెక్టర్ మాలోతు నెహ్రు నాయక్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చాలువతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ మాజీ అధ్యక్షుడు రామావత్ జగన్ లాల్,మానుకోట మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రు నాయక్ టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్,కార్యదర్శి చందు నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ నాయక్ నేనావత్ శంకర్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయక్ తదితరులు కలిసి నెహ్రూ నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది

## అభివృద్ధి పనుల పర్యవేక్షణ

### హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి:** హయత్ నగర్ డివిజన్ లోని పాత గ్రామంలో జరుగుతున్న సి సీ రోడ్డు నిర్మాణా పనులు నాణ్యత లోపించకుండా మంచి గ్రేడ్ సిమెంటు వాడకం క్యూరిఫికేషన్ చేసి వాటర్ ఫ్లో వచ్చినప్పుడు ఆగకుండా పనులు చేపట్టాలని వాపోయారు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బస్తీ వాసుల తో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ యొక్క పర్యవేక్షణలో ఉగాది జగదీష్ ,మాదాసు రాము , లక్ష్మణ్ , బాలు వికాస్ బండారి నర్సింహా ,శ్రీనివాస్ యాదగిరి శివ కుమార్,కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి ధ్యానా యోగా ప్రారంభోత్సవంలో రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్–.నవభూమి:** షాపూర్ నగర్ కౌడ మల్లేష్ శివశక్తి ధ్యాన యోగ శాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ దుర్యోధన రావు సంగీత తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న బిజెపి నాయకులు రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్–.నవభూమి:** బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ఇంటింటికీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి నరసింహ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల బీఆర్ఎస్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం : మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్

## అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు









**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:(నవభూమి ప్రతినిధి)** పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో భాదితులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద ప్రజలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే ను కలిసి పలు వినతి పత్రాలు అందజేశారు. కాలనీలలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీలు, శానినిటేషన్, వీధిలైట్లు పార్కు స్థలాల అభివృద్ధి గురించి దానికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తానని, కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి కాలనీలు బస్తీల అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు.

# షాపూర్ నగర్‌లో ఎస్ఎస్‌వై డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 29: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ లో ఎస్ఎస్ డి వై డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రజలు మానసికంగా శారీరకంగా ఎన్నో రోగాలకు గురవుతున్నారని వాటి నుంచి కాస్తయినా బయట పడాలంటే డాన్స్ ఫిట్నెస్ ఎంతగానో దోహదపడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజులరామరం డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అన్వర్, పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# రెనోవా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉత్సాహంగా 3కె రన్

## ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా నిర్వహణ







**ఖైరతాబాద్ సెప్టెంబర్ 29 (నవభూమి ప్రతినిధి):** మనమంతా గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలని, ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు నడవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతోనే ఇది సాధ్యమని నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన రెనోవా ఆస్పత్రి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ .శ్రీధర్ పెద్దిరెడ్డి ప్రపంచ గుండె దినోత్సవం దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కె రన్‌ను ఆయన ప్రారంభించారు. చుట్టుపక్కల కాలనీలకు చెందిన దాదాపు 200 మందికి పైగా ఇందులో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు బాపు ఘాట్ ఈ పరుగు, చివరకు మళ్లీ 8.35 గంటలకు ఆస్పత్రి వద్దే ముగిసింది. కొద్దిసేపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం పరుగులో పాల్గొన్న అందరికీ అల్పాహారాలు అందించారు. ప్రధానంగా కార్యాలయ సిబ్బంది %ద% మార్కెటింగ్ సిబ్బంది తదితర ప్రాంతాల్లోని వివిధ అపార్టుమెంట్లు, రెసిడెన్షియల్ సొసైటీలకు చెందినవారు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డాక్టర్ .షోయబ్ ఇంటర్ వెన్షన్ కార్డియాలజీ డాక్టర్

తిప్పరాజు డాక్టర్ శివ కుమార్ డైరక్టర్స్ రినోవ హాస్పిటల్స్ లంగర్ హౌస్ వైస్ ప్రెసిడెంట్ కజా జహీర్ అహ్మద్ %ద% జి ఎం రఘు మోహన్ పుప్పాల మాట్లాడుతూ పరిసర ప్రాంతాల వారి సౌకర్యార్థం ప్రపంచ గుండె దినోత్సవం




సందర్భంగా కొన్ని ప్యాకేజీలను ప్రకటించారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 15 వరకు ఇవి అమలులో ఉంటాయని తెలిపారు. 2999/-విలువ చేసే ఈసీజీ, 2డీ ఎకో, కార్డియాలజిస్టు కన్సల్టేషన్ పరీక్షలతో కూడిన ప్యాకేజీని 499/- అందిస్తున్నాము సాధారణంగా నడుస్తున్నా, మెట్లు ఎక్కుతున్నా ఆయాసం వచ్చేవాళ్లుబీ ఏమీ కారణం లేకుండానే చెమట పట్టినవాళ్లు, గుండె బాగా వేగంగా లేదా తక్కువగా కొట్టుకుంటున్నా, గుండెల్లో మంటగా అనిపించినా, దవడ, మెడ లేదా భుజాల్లో నొప్పి వచ్చినా, కాళ్ల వాపు కనిపించినా వెంటనే గుండె వైద్య నిపుణులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిఐసిఐ ఏటీఎంను ప్రారంభించిన దుండిగల్ బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని ప్రణీత్ ప్రణవ్ లీఫ్ లోని క్లబ్ హౌస్ లో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిఐసిఐ ఏటీఎం ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటీఎం సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ అశోక్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ తేజ, జనరల్ సెక్రటరీ గజెందర్ జాయింట్ సెక్రటరీ సంధ్య, సభ్యులు శ్రీనివాస్, శేషగిరి, మనోజ్, మధు, మరియు తదితరులు పాల్గొన్నారు..

# మణికొండలో మాంగళ్య మాల్ ప్రారంభం














**ఖైరతాబాద్‌, సెప్టెంబర్ 29 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాదు నగరంలోని మణికొండ లో మాంగళ్య షాపింగ్ మాల్ 22వ స్టోర్ ను సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు.ఈ స్టోర్ ను మణికొండ లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీలీల షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 22స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు. అతి త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా శ్రీలీల గుంటూరు కారం, ధమాకా పాటలకు స్టెప్పులు వేసి అభిమానులను అలరించింది

# కేజీఎఫ్ వెంచర్ ముందు పట్టదారుల నిరసన

- **అయ్యా మల్లారెడ్డి బాధితులకు న్యాయం చేయండి**
- **కోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకుంటాం అంటూ కేజీఎఫ్ వెంచర్ యజమాని సంతోష్ రెడ్డి**

**కీసర, సెప్టెంబర్ 29,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం అంకిరెడ్డి పల్లి గ్రామ కంఠం లోని కేజీఎఫ్ హెచ్ఎండిఏ వెంచర్ ముందు ఆదివారం అదే గ్రామానికి చెందిన కొందరు పట్టదారులు ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కీసర మండలం అంకిరెడ్డి పల్లి గ్రామం సర్వే నెంబర్ 811,812 అండ్ 813,814,815 లలో 18 ఎకరాల 20 గుంటల భూమిని అప్పనంగా గత 50 సంవత్సరాల కాలంలో తాత ముత్తాతలు సంపాదించిన భూమిని పాత పహానిలో పేర్లు లెకుండా చేసి తమ పేర్లపై చేసుకుని దర్జాగా కేజీఎఫ్ అనే పేరుతో వెంచర్ చేసి ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్న వెంచర్ యజమానిని స్థానిక గ్రామ భాదితులు ఎన్నో పరియాయలు మెరపెట్టుకున్నా, కలెక్టర్ దృష్టి తీసుకెల్లినా లాభం లేకపోవడంతో బాధితులు కోర్టులో స్టేటస్ కో వేయడంతో గత 2007 సంవత్సరంలో భాదితులు అనుకూలంగా తీర్పు రావడంతో కుదేల్ ఐనా యజమాని రాజకీయ నాయకుడి అండదండలతో స్థానిక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అండతో వెంచర్ యజమాని లెక్కచేయకకుండా భాదితులు పట్టించుకోక పోవడంతో.. అంకిరెడ్డిపల్లి భాదితులు మాట్లాడుతూ.. ఎప్పుడూ మా చిన్నప్పుడు మా తాతల ఆస్తి అప్పట్లో అమ్ముకున్నారు. కానీ ఇప్పుడు మా సంతకాలు కూడా లేవు? అందుకే కోర్టులో కేసు వేయడం జరిగింది.ఇప్పుడు ఇట్టి విషయంపై మాకు కోర్టులో స్టేటస్ కో వచ్చింది. ఎన్ని సార్లు వెంచర్ యజమానికి చెప్పిన పట్టించుకోవడం లేదు అని అన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అక్కడి నుండి పంపించారు. వెంచర్ చేసిన సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. మేము అంకిరెడ్డి పల్లీ గ్రామానికి చెందిన పట్టదారుల భూమి నేరుగా కొనలేదు. మేము వారి దగ్గర కొన్న సత్య సాయి ట్రస్ట్ పట్టాదారు జనకిరాములు వరుసల దగ్గర కొన్నమని అన్నారు. అయిన హెచ్ఎండిఏ అనుమతితో లె ఔట్ చేయడం జరిగింది. ఇప్పుడు అమ్మిన పట్ట దారుల వారసులు ఇలా చేయడం సరికాదు అని అన్నారు.ఒక్కవేళ కోర్టు ఏ విధంగా చెపితే వారి ఆదేశాలు మేము పాటిస్తం అని అన్నారు.




# బిజెపి వైపు యువత చూపు: డాక్టర్:మాల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 29:( నవభూమి ప్రతినిధి)** బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దుండిగాల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లి గ్రామంలో మున్సిపాలిటీ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరయి, సభ్యత్వం తీసుకున్న వారిని అభినందనలు తెలియజేశారు మల్లారెడ్డి మాట్లాడుతూ యువత ఎంతో ఆసక్తిగా ఉందని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంతో హుషారుగా యువకులు పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ నాయకులు శ్రీశైలం యాదవ్ మధు శ్రీనివాస్ శేఖర చారి ఎస్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

# సుందర్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కార్పొరేటర్







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(నవభూమి ప్రతినిధి)**సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డినీ కలిసిన రాజీవ్ గృహకల్ప, సుందర్ నర్ , సుభాష్ నగర్ బస్తీ నుంచి వచ్చిన ప్రతి ఒక్కరిని కలిసి వారికున్న సమస్యలు తెలుసుకుని వీలైనంత త్వరలో యూజీడి సిసి రోడ్ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. మరికొందరు వినతిపత్రాలు ఇచ్చారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి







**వనస్థలిపురం-నవభూమి ప్రతినిధి:** డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం కృషి చేస్తుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాదులో సితార గ్రాండ్ హోటల్లో నిర్వహించిన తెలుగు డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ మీడియాని పట్టించుకోకపోవడం విచారకరమని వారన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కు ఈ డిజిటల్ మీడియానే అండగా ఉందని గుర్తు చేశారు. నేడు రేవంత్ రెడ్డి సీఎం అయినాడు అంటే ఈ డిజిటల్ మీడియా పుణ్యమా అని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలో తెలుగు డిజిటల్ మీడియా జర్నలిస్టుల యూనియన్ ఆవిర్భావ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు మురళీకృష్ణ, మహంకాళి తరుణ్, పసుపులేటి కరుణాకర్, నక్క రాజు, యాసిన్, శ్రీనివాస్, రఘుపతి, తన్నీరు నాగేశ్వరరావు, సకినాల రవీందర్, మహేష్, రమేష్, నాగరాజు , శివ , నరసింహారెడ్డి , రాజేష్, సుభాష్ తదితర జర్నలిస్టులు ఉన్నారు.

## మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(నవభూమి ప్రతినిధి)**మాజీ మంత్రులు హరీశ్‌రావు సబితా ఇంద్రారెడ్డి , గంగుల కమలాకర్ చామకూర మల్లారెడ్డి , ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , కేపి వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి , కాలేరు వెంకటేశ్ మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి నగర బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పరిశీలిస్తున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసానిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయపరంగా పోరాటం చేస్తామని వెల్లడించారు. రేవంత్ తుగ్లక్ చర్యలకు వ్యతిరేకంగా మూసీ బాధితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయులో చేరిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:** జర్నలిస్టుల పక్షపాతిగా నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం( టీయూడబ్ల్యూజే-ఐజేయు) పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. ఆదివారం సూరారం లోని కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 కి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యుజె లో చేరారు. యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కోటగడ్డ శ్రీనివాస్, పి సాయిబాబాలతో కలిసి ఆయన సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే నుంచి జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న సంఘం తమదేనన్నారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరం మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సంక్షేమానికి మంచి రోజులు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాల కేటాయింపుకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న జర్నలిస్టుల వివరాల సేకరణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ హెచ్ఎంటీవీ, సాక్షి శర్మ, ఈటీవీ రమణ, టెన్ టీవీ ప్రవీణ్, టీవీ5 ప్రవీణ్, ఐ న్యూస్ భాస్కర్ రెడ్డి, బి ఆర్ కే న్యూస్ సంతోష్, తదితరులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నాగేంద్ర చారి, రాజు మన తెలంగాణ, లక్ష్మణ్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం మొత్తం నరేంద్ర మోదీ వైపు చూస్తుంది-అందెల

## మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలి - శ్రీరాములు అందెల









**మహేశ్వరం-నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని శ్రీరామ్ కాలనీలో రానున్న మహారాష్ట్ర ఎన్నికల దృష్ట్యా గణేష్ చించోలి ఆధ్వర్యంలో లాతూర్ జిల్లా కి సంబంధించిన ఓటర్ల సమావేశానికి ముఖ్య అతిథులుగా లాతూర్ జిల్లా, ఔసా నియోజకవర్గ ఎమ్మెల్యే అభిమన్యు పవర్ మరియు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నవంబర్ 14న జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ విలువైన ఓటును భారతీయ జనతా పార్టీకి వేయాలని వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని అన్నారు. నరేంద్ర మోదీ దేశానికి చేస్తున్నటువంటి సేవలను మరియు ప్రజా సంక్షేమ పథకాలను కొనియాడారు ప్రజల ఆశీర్వాదంతో భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా మహారాష్ట్రలో అవతరించబోతుందని అన్నారు అలాగే లాతూర్ జిల్లా ఔసా నియోజకవర్గానికి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని అభిమన్యు పవర్ మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోజ్, సంతోష్, సుమిత్, హరికృష్ణ, షేర్ సింగ్, ఆకాష్, శివశంకర్, ఆర్ కిరణ్, కిరణ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# మిస్సెస్ ఇండియా 2024 విజేతగా హైదరాబాద్ నగరానికి చెందిన చెందిన డాక్టర్ సూర్య రేవతి మెట్టుకూరు





**ఖైరతాబాద్ సెప్టెంబర్ 29 నవ భూమి ప్రతినిధి:** హైదరాబాద్ నగరానికి చెందిన చెందిన డాక్టర్ సూర్య రేవతి మెట్టుకూరు మిస్సెస్ ఇండియా 2024 విజేతగా నిలిచారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగినటువంటి ఈ పోటీలలో ఆమె మిస్సెస్ ఇండియా టైటిల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. మాస్టర్స్, ఎగ్జిక్యూటివ్ ఆఫ్ ఎంబీఏ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసి అమెరికాలో స్థిరపడినప్పటికీ భారత దేశానికి సేవ చేయాలని గొప్ప సంకల్పంతో ఆమె పనిచేస్తున్నారు. అందులో భాగంగా ఐదు గ్రామాలను దత్తత తీసుకొని ఆయా గ్రామాలలో విద్య వైద్య సదుపాయాలను కల్పించడంతోపాటు మహిళలు మరియు యువతకు సాధికారత కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆమె ఇటీవల ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు ఢిల్లీ నుంచి భారత్ మాత సేవ పురస్కార్ అవార్డులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పలు సినిమా సంస్థలకు ప్రొడక్షన్ అధ్యక్షురాలుగా వ్యవహరించడంతోపాటు పలు సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందినటువంటి మహిళ మిసెస్ ఇండియా అవార్డును గెలుచుకోవడం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులను గెలవాలని ఆకాంక్షించారు.

# కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామితో ఆడుకుంటే మాయమైపోతారు - శ్రీరాములు అందెల

## హిందూ ధర్మ రక్షణ మన అందరి బాధ్యత ..తిరుపతి లడ్డు అపవిత్రతపై నిరసన









**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్పేట్ ఎక్స్ రోడ్ లో తిరుపతి లడ్డు అపవిత్రుతపై వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ యొక్క నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై తన మద్దతును తెలిపారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలపడం చాలా అపవిత్రమని, హిందువుల ప్రత్యక్ష దైవంగా కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమని అన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలు హిందూ సమాజానికి తెలియజేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీరాములు డిమాండ్ చేశారు అలాగే హిందూ ధర్మ రక్షణ మనందరి బాధ్యత అని మన సాంప్రదాయాలు, మన ధర్మాన్ని గురించి చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ, స్థానిక కార్పొరేటర్ గౌరీ శంకర్, కంటెస్టెడ్ కార్పొరేటర్ వెంకట్ రెడ్డి, ధ్యాసాని తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, అడ్వకేట్ అశోక్, వినోద్, హిందూ సంఘాల నాయకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# పురుషోత్తం రెడ్డి అంతిమయాత్రలో మంత్రి పొన్నం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో పురుషోత్తం రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

# ఆదినారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ నవభూమి బ్యూరో :** ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఈటివి బ్యూరో చీఫ్ ఆది నారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్,పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు , ఇతర ముఖ్య నేతలు ఆది నారాయణ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.

# మధుయాష్కి గౌడ్‌ని కలిసిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన పాలకవర్గం ప్రతినిధులు చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని బంజారా హిల్స్ లోని వారి నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా కొహెడలో నూతన మార్కెట్ నిర్మాణం తదితర అభివృద్ధి విషయాలపై వారు మధుయాష్కి గౌడ్ తో చర్చించారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కరా చారి, డైరెక్టర్లు ఉన్నారు

# కాలనీ అభివృద్ధికి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలి

## పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29, ( నవభూమి ప్రతినిధి) :** హెచ్ఎంటి శాతవాహన నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కాలనీ సమస్యల పై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రటరీ యాది రెడ్డి, జాయింట్ సెక్రటరీ సిహెచ్.వెంకట్రామ రెడ్డి, ట్రెజరర్ మదన్ మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ (స్పోర్ట్స్ %డ% కల్చర్) రామనాధం, జోనల్ ఎగ్జిక్యూటివ్ ఎ .కేఏస్ఆర్ చౌదరి, జోనల్ ఎగ్జిక్యూటివ్ బి. బసవలింగయ్య, జోనల్ ఎగ్జిక్యూటివ్ సి. శంకర్ రావు, జోనల్ ఎగ్జిక్యూటివ్ డి ఎ. ప్రకాష్, రామకోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 30న శ్రీమద్భగవద్గీత - అష్టావధానం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(, నవభూమి ప్రతినిధి)**భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలనే సదుద్దేశంతో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్ జ్ఞాన్ హై స్కూల్ సౌజన్యంతో స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం అద్యక్షత వహిస్తున్న ఈ కార్యక్రమంలో అష్టావధాని, ప్రవచన కర్త యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు చే ఈ నెల 30 వ తేది సోమవారం రోజుకుత్బుల్లాపూర్ లోని సత్ జ్ఞాన్ హై స్కూల్ లో మధ్యాహ్నం రెండు గంటలకు భగవద్గీత అవధానం ఏర్పాటు చేసినట్లు నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కార్యక్రమ నిర్వాహకులు గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ అవధానం లో పదవతరగతి లోపు చదివే విద్యార్థులు పృచ్ఛకులుగా పాల్గొని అవధానిని భగవద్గీత లోని అంశాలను ప్రశ్నించనున్నారని ఆయన వెల్లడించారు. ఈ భగవద్గీత అవధానం లో ఎనిమిది అంశాలు ఉంటాయని వాటి వివరాలను తెలియజేసారు.. శ్లోకదర్శనమ్ - ఏదైనా ఒక అధ్యాయంలో ఏదైనా ఓ శ్లోకాన్ని అడిగితే ఆ శ్లోకాన్ని చెప్పి వివరించడం.ఉదా: 'సర్వధర్మాన్' అని శ్లోక ప్రారంభాన్ని చెబితే ఆ శ్లోకం మొత్తాన్ని చెప్పి వివరించడం.. సంఖ్యాదర్శనమ్ - ఏదైనా ఒక అధ్యాయంలో ఈ సంఖ్య గల శ్లోకాన్ని చెప్పమంటే ఆ శ్లోకాన్ని చెప్పాలి.ఉదా: 5వ అధ్యాయంలో 16వ శ్లోకం అని అడిగితే ఆ శ్లోకాన్ని చెప్పాలి.. అంత్యాక్షరి - ఏదైనా ఓ శ్లోకాన్ని చెప్పి ఆ శ్లోకం చివరి అక్షరాన్ని లేదా మూడవ పాదం మొదటి అక్షరం తీసుకొని ఆ అక్షరంతో మొదలయ్యే భగవద్గీతా శ్లోకాన్ని చెప్పడం.ఉదా: సరస్వతీ నమస్తుభ్యం. అని పృచ్ఛకులు శ్లోకం చెబితే ఆ శ్లోకం చివరి అక్షరము 'దా' అనే అక్షరంతో దాతవ్యమితి. అని గీతాశ్లోకాన్ని చెప్పాలి..అధ్యాయవివరణమ్ అధ్యాయాలలో ఏ అధ్యాయం గురించి చెప్పమంటారో దాని గురించి వివరించి చెప్పడం. అధ్యాయంలో ఎన్ని శ్లోకాలున్నాయి? ఆ అధ్యాయంలో చెప్పిన విషయాలు ఏమిటి? దాని గొప్పతనం, ఆచరణ ఎలామొదలైనవి.అఖండపఠనమ్ - ఏదైనా ఓ శ్లోక పాదాన్ని చెబితే అక్కడి నుండి ధారగా ఆపనంత వరకు శ్లోకాలను అఖండంగా చదవడం.ఉదా: 'హృషీకేశం తదా వాక్యం' అని అడిగితే ఆ శ్లోకం నుండి ఆపనంత వరకు చెప్పాలి.. విలోమపఠనమ్ - ఏదైనా ఒక అధ్యాయంలో ఈ సంఖ్య గల శ్లోకాన్ని చెప్పమంటే ఆ శ్లోకాన్ని విలోమ క్రమంలో చెప్పాలి.10 అధ్యాయం 12వ శ్లోకం అని అడిగితే ఆ శ్లోకాన్ని 4వ పాదం, 3వ పాదం, 2వ పాదం, మొదటి పాదం ఈ క్రమంలో చెప్పాలి.. అక్షరదర్శనమ్ - ప్రతి శ్లోకంలో నాలుగు పాదాలుంటాయి. ప్రతి అనుష్టుప్ ఛందస్సు శ్లోక పాదంలో 8 అక్షరాలు, త్రిష్టుప్ ఛందస్సు శ్లోక పాదంలో 11 అక్షరాలు ఉంటాయి. ఏదైనా ఒక అధ్యాయంలో ఒక శ్లోక సంఖ్య చెప్పి ఆ శ్లోకపాదసంఖ్య ఆ పాదంలోని అక్షర సంఖ్య చెబితే ఆ అక్షరాన్ని చెప్పడం.ఉదా: 6వ అధ్యాయంలో 8వ శ్లోకంలో 3వ పాదంలో 5వ అక్షరం అని అడిగితే ఆ అక్షరం చెప్పాలి. చ్య- అక్షరం.. అప్రస్తుత ప్రసంగము - ఈ ఏడు ప్రక్రియలు జరుగుతున్న సమయంలో ఏ సమయంలో అయినా అవధాని ఆలోచించే సమయంలో అవధానానికి అవరోధంగా ప్రశ్నిస్తే జవాబివ్వడం.ఈ విధంగా పృచ్ఛకులు అడిగే ప్రశ్నలకు అవధాని అప్పటికప్పుడే సమాధానం ఇస్తారని నిర్వాహకులు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ భగవద్గీత, అవధానం పట్ల ఆసక్తి గలవారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# విరాహత్ అలీకి మరసం సత్కారం

**కూకట్‌పల్లి-నవభూమి ప్రతినిథి:** మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో జరిగిన మ.ర.సం 38వ వార్షికోత్సవ సభలో ఆయనను ఘనంగా సత్కరించి వారి ఆత్మీయత పంచుకున్నారు. నిర్బంధాలను సైతం లెక్కజేయ కుండా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంతో పాటు మంజీరా రచయితల సంఘం కార్యకలాపాలను మెతుకుసీమలో విస్తరింపజేసేందుకు ప్రజా పాత్రికేయుడిగా విరాహత్ అలీ పోషించిన పాత్ర అభినందనీయమని పలువురు కొనియాడారు. మ.ర.సం అధ్యక్షుడు కె.రంగాచారీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి



సంపాదకులు కె. శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం, మ.ర.సం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దేవిప్రసాద్, కె. అంజయ్య, తోట అశోక్, అలాజీపూర్ శ్రీనివాస్ లతో పాటు సిద్దిపేట జర్నలిస్టులు పాల్గొన్నారు.





# తుకమ్మ కుంటల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

## డివిజన్ పరిధిలో అధికారులతో కలిసి బతుకమ్మ కుంటలను పరిశీలించిన కార్పొరేటర్





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29, ( నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ కుంటల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆదివారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కార్పొరేటర్ పర్యటించి బతుకమ్మ కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ కుంటలకు కావలసిన మరమ్మత్తులు చేపట్టాలని అలాగే అవసరమైన చోట్ల లైట్లను అమర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, భద్రయ్య, తులసి దాస్, స్థానిక నాయకులు ఆంజనేయులు, జగదీష్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కొండలరావు శ్రీనివాస్ సాగర్, రవీందర్ రావు, సోమయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్న, రమేష్ రావ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటల రాజేందర్ చేపట్టే రైతు దీక్షకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు తరలిరావాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:(నవభూమి ప్రతినిధి)** మాల్కాజిగిరి పార్లమెంటు ఎంపీ ఈటల రాజేందర్ ఇందిరాపార్క్ దగ్గర దీక్ష చేస్తున్న సందర్భంగాగాజులరామారం బిజెపి నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంస్థనాయకులకుఇందిరాపార్క్ ఈనేల 30,.ఉదయం 10 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల కు ఎంపీ ఈటెల రాజేందర్ ఇందిరాపార్క్ దగ్గర రైతు దీక్ష చేస్తున్న సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ రైతు దీక్ష లో పెద్ద ఎత్తున పాల్గొనాలనీ కోరారు.

# నాటి తెలంగాణ ఉద్యమ పోరాటంలో భాగంగా ఇందిరా పార్కు వద్ద పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని కోరుతూ చేపట్టిన మహా ధర్నా

## దీక్ష చేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 29( నవభూమి ప్రతినిధి),**నాటి తెలంగాణ ఉద్యమ పోరాటం లో భాగంగా ఇందిరా పార్కు వద్ద పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని కోరుతూ చేపట్టిన మహా ధర్నా ,దీక్ష చేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం ,రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి నాలుగు రోజుల పాటు దీక్ష నిర్వహించడం జరిగింది



## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 3 నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి :కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29, ( నవభూమి ప్రతినిధి) :** ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్ అన్నారు. ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర ఫస్ట్ కేర్ ఫార్మసీ ఆధ్వర్యంలో మేనేజర్ శేఖర్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఫస్ట్ కేర్ ఫార్మసీ మేనేజర్ శేఖర్ పాల్గొని మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొవాలన్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చుని ఆయన తెలిపారు. వైద్య శిబిరం అనంతరం కూడా ఆల్విన్ కాలనీలోని ఫస్ట్ కేర్ ఫార్మసీలో బిఎంఐ పరీక్షలు ప్రతిరోజు ఉచితంగా నిర్వహించబడునని, ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని శేఖర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, బిఎంఐ తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సురేష్, ఫస్ట్ కేర్ ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గొప్ప, సేవా, మనసు ఉంటే చాలు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

### శ్రీనివాస్ గౌర ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి హాజరైన బండి






**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29, ( నవభూమి ప్రతినిధి) :** సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గొప్ప ధనవంతులే అయ్యుండనవసరం లేదని, గొప్ప, సేవా మనసు ఉంటే చాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శ్రీనివాస్ గౌర ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బేగంపేట ప్రకాష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత ఆక్యుపంచర్ వెల్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ..తనకున్న దాంట్లో కొంతైనా సమాజ సేవకు వినియోగిస్తున్న శ్రీనివాస్ ను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా పాలిటెక్నిక్ చదివే సమయంలో రమేష్ క్లాస్మేట్స్ ఆయనకు షీల్డ్ అందజేసి శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కూకట్ పల్లిలో బతుకమ్మ సంబురాలు

### 10న పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ

### కూకట్పల్లి బతుకమ్మ కమిటీ సభ్యులు కంచనపల్లి నాగరాజు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29, ( నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు పత్రికగా నిలిచిన బతుకమ్మ సంబరాలను ఈ నెల 30వ తేదీ నుంచి కూకట్ పల్లిలో ఘనంగా నిర్వహించనున్నట్లు కూకట్పల్లి బతుకమ్మ కమిటీ సభ్యులు కంచనపల్లి నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పోటీ తత్వంతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ వేడుకలలో పాల్గొంటారన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి రాష్ట్రంలోనే అతి పెద్ద బతుకమ్మల ప్రత్యేకతను కూకట్ పల్లిలో మహిళలు సొంతం చేసుకుంటారన్నారు. ఈసారి బతుకమ్మలకు అమావాస్యకు ముందు రోజు మంగళవారం రావటంతో తొలి రోజు బతుకమ్మ బొడ్డెమ్మలను బయటకు తీసుకురావద్దనే సంప్రదాయం ఉందని, దీంతో సోమవారమే బతుకమ్మ వేడుకలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బతుకమ్మ వేడుకల కోసం కూకట్ పల్లి అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లను చేస్తుందన్నారు. కూకట్ పల్లి ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసే ఈ వేడుక లకు మహిళలు భారీ ఎత్తున హజరు కానున్నారని తెలిపారు. పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీన పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నాగారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నాగారం, సెప్టెంబర్ 29,(నవభూమి న్యూస్):** పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక మధుర జ్ఞాపకాలతో ఆనందపరవశం నిండింది అన్ని కౌన్సిలర్ పంగ హరిబాబు తెలిపారు. ఆదివారం నాగారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యాసంవత్సరం లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏ. ఎస్. రావు నగర్ లోని హెూటల్ కినరా గ్రాండ్ లో ఒక్కచోట చేరారు.

సందడి చేస్తూ ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా సాగింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఉబ్బి తబ్బిబయ్యారు. విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు విజయకుమార్, పెంట్ రెడ్డి, పుష్పలత, దయానంద్ రెడ్డి, జగన్నాధ రావు హాజరయ్యారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించి అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో విల్సన్, పంగ హరిబాబు, ఘణపురం కొండల్ రెడ్డి, ఘణపురం వెంకట్ రెడ్డి, కిష్టన్న గారి నర్సింగ్, శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అయూబ్ బేగ్, కుతుస్ బెగ్, కొండల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లేష్, లక్ష్మణ్ రావు, జావీద్, కిషోర్ గౌడ్, సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాల్ బస్టాండ్‌కు బస్సులు వచ్చేలా చొరవ చూపండి

### ఎమ్మెల్యే మల్ రెడ్డికి విన్నవించిన కాంగ్రెస్ నేతలు

### ఎంపీడీఓ పరిశీలించాలని ఆదేశించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (నవభూమి ప్రతినిధి):** మాల్ గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ కు కేటాయించిన స్థలంలోకి బస్సులు వచ్చేలా చొరవ చూపాలని యాచారం కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మాల్ గ్రామంలో బస్టాండ్ స్థలంలోకి బస్సులు రాక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. దసరా పండుగ లోపల బస్టాండ్ లోకి బస్సులు వచ్చేలా చూడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ తో పాటు, యాచారం మండల ఎంపీడీఓతో ఫోన్ లో మాట్లాడారు. మాల్ గ్రామంలో బస్టాండ్ కి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి వెంటనే బస్సులు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకురావడం పట్ల వారిని అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఇదే విధంగా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు లిక్కి జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్మిపతి గౌడ్, బాసాని బుచ్చిరెడ్డి, చిన్నోల మల్లేష్, గిరమోని రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల్ గ్రామస్తులు అన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదులో బిజెపి నాయకులు రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 29:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ లో సదానంద గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది . ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు 125 డివిజన్ గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి ఆదిత్య యాది లాల్ మురళీకృష్ణ జగదీష్ గారితో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహా మెట్రో

(1వపేజీ తరువాయి) మొత్తం 36.6 కిలోమీటర్ల పొడవు కలిగిన మార్గంలో 35 కిలోమీటర్ల వరకు ఎలివేటెడ్ కారిడార్ (ఆకాశమార్గం) ఉంటుంది. మిగిలిన 1.6 కిలోమీటర్ల మార్గం భూగర్భంలో రానుంది. శంషాబాద్ దాటిన తర్వాత భూగర్భస్టేషన్‌గా ఎయిర్‌పోర్టు స్టేషన్ వస్తుంది. మొత్తం ఈ మార్గంలో 24 మెట్రోస్టేషన్లు ఉంటాయి.

మొదటి దశలోని కారిడార్-3 (నాగోలు-రాయదుర్గ్)కి అనుసంధానంగా దీనిని నిర్మిస్తున్నారు. రాయదుర్గ్ స్టేషన్ తర్వాత బయో డైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్డు, నానక్‌రామ్‌గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట నియోపోలీస్ వరకు నిర్మించనున్నారు. ఇది పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌లో ఉంటుంది. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి.

జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు ఇప్పటికే ఉన్న కారిడార్-2కు పొడిగింపుగా దీనిని నిర్మించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొత్తం 7.5 కిలోమీటర్ల లైన్ ఉంటుంది. ఇది పాతబస్తీలోని మండిరోడ్ మీదుగా దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా చాంద్రాయణగుట్ట వరకు వెళ్తుంది. ఈ కారిడార్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ మెట్రో మార్గానికి కేవలం 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వాటి పేర్లపైనే స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య ఉన్న 60 అడుగుల రోడ్డును, శాలిబండ జంక్షన్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఉన్న 80 అడుగుల రోడ్డును ఏకరీతిగా 100 అడుగులకు విస్తరించనున్నారు. స్టేషన్ ఉండే ప్రాంతాల్లో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరించనున్నారు. కాగా, రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌కు సంబంధించి దాదాపు 1100 ఆస్తులను సేకరించనున్నారు. ఇందులో 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశారు. మిగిలిన ఆస్తులు పురోగతిలో ఉన్నాయని, ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలున్నాయని అధికారులు తెలిపారు. వాటికి తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు, మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మార్గంలో దాదాపు 6 స్టేషన్లు వస్తాయని, పూర్తిగా ఎలివేటెడ్‌గా నిర్మిస్తామని చెప్పారు.

ముంబయి జాతీయ రహదారిపై కారిడార్-1 (ఎల్‌బీనగర్-మియాపూర్)కు అనుసంధానంగా మియాపూర్-పటాన్‌చెరు మార్గాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి పనులను ప్రారంభించి పటాన్‌చెరు వరకు 13.4 కిలోమీటర్ల మార్గాన్ని చేపట్టనున్నారు. ఈ లైన్ ఆల్విన్ క్రాస్‌రోడ్డు, మదీనాగూడ, చందానగర్, బీహెచ్‌ఈఎల్, ఇక్రిశాట్ మీదుగా వెళుతుంది. దీనిని పూర్తిగా ఎలివేటెడ్ గా నిర్మించనున్నారు. ఇందులో దాదాపు 10 స్టేషన్లు రానున్నాయి.

విజయవాడ హైవేపై కారిడార్-1 మియాపూర్-ఎల్‌బీనగర్ లైన్‌కు అనుసంధానంగా దీనిని నిర్మించనున్నారు. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మొత్తం 7.1 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇది చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళుతుంది. దీనిని పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌గా చేపట్టనున్నారు. దాదాపు 6 స్టేషన్లు రానున్నాయి.

సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ఫోర్త్‌సిటీ మెట్రో కనెక్టివిటీని కూడా రెండో దశలోనే చేపట్టనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కిలోమీటర్ల కారిడార్‌ను ప్రతిపాదించారు. ఎయిర్‌పోర్టు నుంచి శ్రీశైలం హైవే మీదుగా తుక్కుగూడ ఓఆర్ఆర్, ఆదిభట్ల, కొంగరకలాన్ వద్ద డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ చేపట్టి.. ఫోర్త్‌సిటీకి మెట్రోను తీసుకెళ్లనున్నారు. ఎయిర్‌పోర్టు-ఫోర్త్‌సిటీ మార్గానికి సంబంధించి పెద్దగా భూసేకరణ సమస్యలు ఉండవని భావిస్తున్నారు. ఇక్కడ ఇప్పటికే ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ఉండడమే ఇందుకు కారణం. ఈ మార్గంలో 6 నుంచి 8 స్టేషన్లు వచ్చే అవకాశం ఉంది. కాగా, ఈ డీపీఆర్‌ను ఆకర్షణీయమైన ఫీచర్లతో వినూత్న రీతిలో తయారు చేస్తున్నారు.

రెండో దశలో తొలుత ప్రతిపాదించిన 5 కారిడార్లతోపాటు ఫోర్త్‌సిటీ కారిడార్‌ను కూడా ఇందులోనే పూర్తి చేయనున్నారు. అయితే ఇప్పటికే పూర్తిచేసిన 5 కారిడార్ల డీపీఆర్‌ను త్వరలో కేంద్రానికి సమర్పించనున్నారు. అనుమతి వచ్చిన వెంటనే ఆయా పనులను ప్రారంభించనున్నారు. అయితే ఫోర్త్‌సిటీ డీపీఆర్ తయారు చేయడంలో కాస్త ఆలస్యం జరుగుతుందని, ఈ పనులకు సంబంధించిన బడ్జెట్‌ను మాత్రం రెండో దశలోనే పొందుపరుస్తామని అధికారులు తెలిపారు. ఫోర్త్‌సిటీ మెట్రో కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన సుమారు రూ.8 వేల కోట్లతో కలిపి మొత్తం రెండో దశ ప్రాజెక్టుకు వ్యయం రూ.32,237 కోట్లు (రూ.24,237 కోట్లుగా రూ.8,000 కోట్లు)గా అంచనా వేశామన్నారు. దేశంలోని వివిధ నగరాల్లో ఉన్న ఇతర మెట్రోరైలు ప్రాజెక్టుల మాదిరిగానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు.

# నా నియోజకవర్గంలో కూల్చివేతలొద్దు

■ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి,నియోజకవర్గంలోని అధికారులకు నా సూచన

■ సంగారెడ్డి టిపిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎమ్మెల్యే,తూర్పు జగ్గారెడ్డి



ఖైరతాబాద్, సెప్టెంబర్ 29 (నవభూమి ప్రతినిధి), ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ఔటర్ రింగ్ రోడ్డు లోపల మాత్రమే చర్యలు చేపడుతుందని ప్రకటించారు రింగ్ రోడ్డు బయట హైడ్రా యాక్షన్ ఉండదని చెప్పారు కానీ సంగారెడ్డి నియోజకవర్గంలో హైడ్రా పేరుతో కూల్చివేతలు ఉంటాయని ప్రచారం జరుగు తోంది నియోజకవర్గ వర్గంలోని అధికారులు అత్యుత్సాహం చూపిం చకండి ప్రజలను భయభ్రాంతుల కు గురి చేయకండి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి నా సూచన సంగారెడ్డి నియోజకవర్గంలో ఇలాంటి కూల్చివేతలు లేకుండా చూడండి ఎందుకంటే నా నియోజకవర్గ ఔటర్ రింగ్ రోడ్డుకు బయట ఉంటుంది కాబట్టి ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం నా నియోజకవర్గంలో కూల్చివేతలు ఉండకూడదుఒకవేళనాని యోజకవర్గంలో ఏమైనా చర్యలు తీసుకోవాలనుకుంటే ముందుగా నా దృష్టికి తీసుకురండి నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడతా. నా నియోజకవర్గ ప్రజలను భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేయకండి తూర్పు జగ్గారెడ్డిమాజీ ఎమ్మెల్యేసంగారెడ్డి. టి పి పి సి వర్కింగ్ ప్రెసిడెంట్

# మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బృంగి గోవర్ధన్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:( నవభూమి ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉన్నది. కానీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ లేదు. రాష్ట్ర రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను కొత్తగా ఏర్పాటు చేసుకువడము జరిగింది అన్ని జిల్లాలలో దాని అనుబంధ బ్రాంచులు ఏర్పడినవి .ఈరోజు కుత్బుల్లాపూర్ యోజకవర్గం లోని షిర్డీ హిల్స్ కాలనీ యందు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ సమావేశం జరిగింది . కొత్తగా అసోసియేషన్ ను ఎన్నుకోవడం జరిగింది .ఇట్టి అసోసియేషన్ కు అధ్యక్షులుగా బృంగి గోవర్ధన్ , గౌరవ అధ్యక్షులుగా ఏ శ్రీనివాస రావు ,బి వీరన్న, జనరల్ సెక్రటరీ తోట వెంకటేశ్వరా రావు( టి వి రావు ), కోశాధికారి గ పి శివప్రసాద్ , ఉపాధ్యక్షులు యూ.లక్ష్మణ్ , బి. శ్రీధర్ రావు, జాయింట్ సెక్రటరీ పి.సాంబశివ రావు, ఆర్గనైజి%గ్ సెక్రటరీ .ఎం రమేష్, కార్యవర్గ సభ్యులు జె. శ్రీనివాస రావు , బి.జయసింహా , మాలకొండయ్య, వాజీద్ అలీ ఖాన్, మరియు గంగ రామ్ ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు.

# సామాన్యులకు మేలు జరిగేలా



(1వపేజీ తరువాయి) ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలి, వారి సమస్యలను పరిష్కరించాలి. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనది. అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది. ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా, లేదా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుంది. విధి విధానాలు రూపొందిస్తుంది. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలి. కలెక్టర్ నుండి అనుమతి తీసుకున్న తర్వాతే తహశీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపితో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచింది కానీ, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌళిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని అవసరమేరకు సిబ్బందిని కూడా నియమించలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని తహశీల్దార్ల కార్యాలయాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రిగారు క్లియర్ చేశారని వెల్లడించారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో దాదాపు రెండు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన తహశీల్దార్లు గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను వాటి వల్ల ప్రజలు ఎదురుకొన్న ఇబ్బందులను భవిష్యత్తులో ఏ విధంగా చేస్తే బాగుంటుందని పలు అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు ఐఏఎస్, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.